అగ్ని బాధితులకు మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గార : మండలం శ్రీకూర్మం పంచాయతీ ఒనుమువానిపేట గ్రామంలో షార్ట్ సర్క్యూట్ వలన ఇల్లు కాలిపోయాయి. ఒనుము నీలమ్మ, ఆవల లక్ష్మి, పుర్రి అప్పలరామయ్య ఇళ్లు పూర్తిగా కాలి భూడిద అయ్యాయని తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే, టీడీపీ శ్రీకాకుళం నియోజకవర్గ ఇన్చార్జి గుండ లక్ష్మీదేవి గ్రామానికి చేరుకొని బాధితులకు బియ్యం, బట్టలు, కొంత ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కైబడి రాజు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోర సురేష్, మాజీ మార్కెట్ చైర్మన్ కోరాడ వెంకటరావు, నగర బీసీ అధ్యక్షులు ఉంగటి రమణ, నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రోణింకి కళ్యాణ్, దుంగ రమణ, రాష్ట్ర పొందర కమిటీ సభ్యులు అధికారుల ఆదినారాయణ, అందవరపు హరి, వార్డు మెంబర్ రాజారావు, కుప్పలి భాస్కర్, పరపతి ఆశిరయ్య, రెల్ల అప్పన్న, సురేష్ గ్రామ పెద్దలు కలగ నీలం, కొల్లి అప్పల రామయ్య ఇతర పెద్దలు పాల్గొన్నారు.

ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : విద్యార్థి దశనుండే ప్రతి ఒక్కరూ సూచి శుభ్రతతో పాటు ఆరోగ్య జాగ్రత్తలు పాటించవలసిన అవసరం ఎంతైనా ఉందని మెళియాపుట్టి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య అన్నారు. నేషనల్ డివైనింగ్ డే సందర్భంగా మంగళవారం మెళియపుట్టి మండల కేంద్రంలోగల ఎంపీపీ స్కూల్లో విద్యా ర్థులకు మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆరోగ్యపరిరక్షణ సంబంధించి విద్యార్థులకు ఆరోగ్య పరమైన అంశాలపై అవగాహన కల్పించారు. వైద్యాధికారితోపాటు స్థానిక ప్రధానోపాధ్యాయులు త్రినాధరావు, ఈవో భోగిరాం, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

రీజనల్ డైరక్టర్‌గా కమిషనర్ ఓబులేష్

అభినందించిన లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేష్ కు రీజినల్ డైరక్టర్‌గా పదోన్నతి లభించడం పట్ల లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, అభినందనలు తెలిపారు. సెలక్షన్ గ్రేడ్ కమిషనర్‌గా ఉన్న ఆయనకు రీజనల్ డైరక్టర్ కమ్ అపిలేట్ కమిషనర్‌గా పదోన్నతి రావడంతో సోమవారం లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం ప్రతినిధులు ఆయనను తన చాంబర్‌లో కలుసుకొని అభినందించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం అధ్యక్షులు కెఎస్ ఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ కమిషనర్‌గా జిల్లాలో బాధ్యతలు చేపట్టిన నుంచి ఓబులేష్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రజా సమస్యలతో పాటు కార్యాలయ ఉద్యోగుల, సిబ్బంది సమస్యలకు పరిష్కారం చూపడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారని తెలిపారు. నగరాభివృద్ధికి తోడ్పడే ఏపని చేయడానికైనా ముందుండి సుందరంగా శ్రీకాకుళాన్ని తీర్చిదిద్దడంలో సఫలీకృతులయ్యారని కొనియాడారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా జాతీయస్థాయి అవార్డు సాధించి సిక్కోలుకే వన్నె తెచ్చారని తెలిపారు. అలాగే లయన్స్‌క్లబ్ చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తున్న ఓబులేష్‌కు పదోన్నతి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సెంట్రల్ శ్రీకాకుళం సెక్రటర్ ఆర్ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పొన్నాడ రవికుమార్, జీబి గాంధీ, ఎస్ బ్రహ్మాజీ, రీజనల్ చైర్మన్ నటుకుల మోహన్, మాజీ అధ్యక్షులు బాడాన దేవభూషణరావు, తాలాడ అప్పలనాయుడు, శ్రీనివాసరావు, శిల్లామణి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులందరికీ నిత్యవసర సరుకులందించే బాధ్యత అధికారులదే

పౌర సరఫరాల శాఖ కమిషనర్ అరుణ్ కుమార్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : రైస్‌కార్డు ఉన్న లబ్ధిదారులందరికి నిత్యవసర సరుకులు అందించే బాధ్యత అధికారులదేనని పౌర సరఫరాల శాఖ కమీషనర్ హెచ్.అరుణ్ కుమార్ స్పష్టం చేశారు. పి.డి.ఎఫ్ అంశాలపై సంబంధిత అధికారులతో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సి.ఎస్., డి.టీలు, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నిత్యావసర సరుకులు బియ్యం, కందిపప్పు, పంచదారా తదితర సామాగ్రి వంపిణిలో ఆలస్యనికి గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ ప్రతినెలా 1వతేదీ నాటికి నిత్యావసర సరుకులు లబ్ధిదారులకు అందజేయ డంపై కమిషనర్ ఆరా తీయగా పంపిణికి చేపట్టిన చర్యలు జిల్లా సరఫరాల అధికారి వివరించారు. ప్రతి నెల రికన్సిలేషన్ అవుతున్న తేదీ తదితర వివరాలు అడుగగా సి.ఎస్.డి.టిలు వివరించారు. రికన్సిలేషన్ ఆలస్యం అవ కుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ప్రతి లబ్దిదారుడి ఇంటికి సరుకులు ఎమ్.డి.యు. వాహనం ద్వారా అందజేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించరాదని హితవు పలికారు. జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ మాట్లాడుతూ ప్రతి నెల 15వ తేదీన సమావేశం నిర్వహించాలని కమిషనర్ సూచించడం జరిగింది. సూచనల మేరకు సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది సమావేశంలో వచ్చే అంశాలు పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరిగితుందన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ యం.నవీన్, జిల్లా సరఫరాల అధికారి డి.వి.రమణ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.జయంతి, అందరు సివిల్ సప్లై డి.టి.లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు : ఎమ్మార్వో రవిచంద్ర

విశాలాంధ్ర-పాతపట్నం : మండలంలో ఈ నెల 15వ తేది నుండి 29వ తేది వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పాతపట్నం తహసీల్దార్ మండల మేజిస్ట్రేట్ కే. రవిచంద్ర తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అయన మీడియాతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవంచనియా సంఘటనలు జరగ కుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలుచేయటం జరుగుతుందని అయన తెలిపారు. అంతేకాకుండా పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రాలవద్ద ఇతరులు ఆ ప్రాంతంలో ఉండ కూడదని ప్రశాంత వాతావరణంలో విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు వ్రాసే విధంగా ప్రతిఒక్కరూ సహకరించాలని తహసీల్దార్ కోరారు. పరీక్ష జరిగే సమయంలో పరీక్ష సెంటర్ పరిసరాలలో ఉన్న జిరాక్స్ సెంటర్ ను కూడా మూసివేయాలని తహసీల్దార్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు ఒక కిలోమీటరు దూరంలో గుంపులు గుంపులుగా ఉండరాదని అలాగే ఒకరికి మించి ముగ్గురు ఉన్న చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ తెలి పారు. అంతేకాకుండా పరీక్ష కేంద్రాలవద్ద విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన అన్ని వసతు లను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించటం జరిగిందని వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పరీక్ష కేంద్రాల వద్ద హెల్త్ సిబ్బందిని కూడా నియమించే విధంగా పి హెచ్ సి శాఖ చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు మండల మేజిస్ట్రేట్ తెలిపారు. అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులకు మంచి నీరు అందించాలని అయన కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రమించిన రథసారదులకు కృతజ్ఞతలు

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావు

విశాలాంధ్ర-కవిటి : శ్రీకాకుళం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రమించిన రథసారథిలందరికీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావు నివాసం వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బలపరిచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. జిల్లా నుంచి యాదవులకు చట్టసభల్లో అవకాశం కల్పించిన గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.ఎన్నికల నామినేషన్ దాఖలు చేసిన మొదలు విస్తృత ప్రచారంతో పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా తనకు వెన్నుదన్నుగా నిలిచి ఎన్నికను తమ ఎన్నికగా భావించి శ్రమించిన జిల్లా నాయకత్వానికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీపీలకు జడ్పిటిసిలకు, మున్సిపల్ కౌన్సిలర్లకు, చైర్‌పర్సన్‌లకు, ఎంపీటీసీలకు, నాయకులకు, కార్యకర్తలకు, హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు. నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ప్రయాణం సాగించి నిస్వార్థంగా సేవ చేశానని ఇన్నాళ్లకు చట్టసభల్లోకి వెళ్లే అవకాశం వచ్చిందనీ అన్నారు. ఈ అవకాశం జిల్లాలో యాదవులకు దక్కిన గౌరవంగా భావిస్తూ యాదవలకు అవకాశం కల్పించిన వైయస్ జగన్మోహన్‌రెడ్డికి జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, మాజీ ఎంపీపీ నర్తు చామంతి, పిఎం తిలక్,దువ్వ కృష్ణారెడ్డి, ఎన్ని అశోక్, ఎర్ర రవి, బడ్డాయి మురళి, ఉప్పాడ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం



విశాలాంధ్ర-మందస : మండలం చిక్కిడిగం పంచాయితీ తొబ్బురు గ్రామం కు చెందిన పి.పావనికి సంవత్సరాలు కు మొదటి కానుపు ఎనిమిది నెలలు గర్భిణీ కు పురిటి నొప్పులు మొదలు కావడంతో వారు 108 కు సమచారం ఇవ్వడంతో మందస మండలం అంబులెన్సు హూట హూటిన బాధితురాలి గ్రామంకు చేరుకొని బాధితురాలిని అంబులెన్స్‌లోకి తీసుకున్న వెంటనే పురిటి నొప్పులు అధికంగా కావడంతో ఈఎంటీ శంకర్, పైలట్ మురళి మోహన్ ఎంతో చాక చక్యంగా డెలివరీ చెయ్యడంతో మగ బిడ్డకు జన్మ నిచ్చింది. తల్లి బిడ్డను దగ్గరలో గల సీహెచ్‌సీ వలాస ఆసుపత్రిలో చేర్పించారు. ఫలితంగా బాధితురాలి తల్లిదండ్రులు, హాస్పిటల్లో 108 సిబ్బందిని అభినందించారు.

నేటి నుంచి డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుంచి నిర్వహిస్తామని డాక్టర్ ఎస్ ఉదయ్ భాస్కర్ తెలిపారు. 66 కేంద్రాల్లో మధ్యాహ్నం రెండు నుంచి ఐదు గంటల వరకు జరిగే డిగ్రీ మూడవ సెమిస్టర్ రెగ్యులర్ సప్లమెంటరీ పరీక్షలకు 12,440 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. 20 కేంద్రాల్లో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరిగే ఈ ఐదవ సెమిస్టర్ సప్లమెంటరీ పరీక్షలకు 5300 మంది హాజరవుతారన్నారు. ప్రశ్నాపత్రాలను 14 పోలీస్ స్టేషన్లో, 9 డిగ్రీ కళాశాలలో భద్రపరిచి వీటిని ఏ రోజుకు ఆ రోజు పరీక్ష కేంద్రాలకు పంపిస్తామన్నారు.

నవధాన్యాలు సాగుపై ర్యాలీ

- నవధాన్యాల సాగుతో భూసారాన్ని పెంచండి
- సూక్ష్మజీవులు వృద్ధి చెందటంతో పాటు కార్బన్ శాతం పెరుగుతుంది
- యూనిట్ మండల యాంకర్ నక్క చిరంజీవరావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: మండలంలోని చేపేనపేట యూనిట్ మండల యాంకర్ నక్క చిరంజీవి రావు ఆధ్వర్యంలో నిమ్మతొర్లువాడ, పాత నిమ్మతొర్లువాడ గ్రామాలలో నవధాన్యాలు సాగుపై ర్యాలీ నిర్వహించారు. నవధాన్యాలు సాగు చేయండి భూసారాన్ని పెంచండి అంటూ నినాదాలు చేపట్టారు. అనంతరం చిరంజీవి రావు నవధాన్యాలు సాగుచేసే విధానం గురించి వివరించారు. తొలకరి వర్షాలు పడక ముందు పొడి నేలల్లో ముప్పై రకాలకు పైగా విత్తనాలను వేసుకోవాలి న్నారు. ఈ విధంగా పలు రకాల విత్తనాలు నేలలో వేసుకోవడం వలన భూమిలోని పంటలకు అవసరమైన సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది అపారమైన సారవంతం ఏర్పడుతుందని అన్నారు. సారవంతంతోపాటు నేలలో సేంద్రీయ కర్బన్ శాతం పెరిగి జీవన ద్రవ్యం ఏర్పడుతుందని తెలిపారు.కావున రైతులంతా ప్రకృతి సాగులో నవధాన్యాలు పద్ధతిని అనుసరిస్తూ పంటలు పండించాలని, ప్రకృతిలో లభించే సహజ వనరులను వినియోగించుకొని ప్రకృతి విధానంలో పంటలు పండించి విషతుల్యం కాని ఆహారాన్ని సమాజానికి అందించే బాధ్యత రైతులు సమిష్టిగా తీసుకోవాలని ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ నక్క చిరంజీవరావు కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరావు, లక్ష్మి, కృష్ణవేణి మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధమైంది. ఈనెల 15వ తేదీ బుధవారం నుంచి ఏప్రిల్ 1 వరకు జరగనున్న ఇంటర్మీటియట్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. కోటబొమ్మాళి మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగనున్నాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 230, ద్వితీయ సంవత్సరం 233 మంది, వంశధార జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 182 మంది, ద్వితీయ సంవత్సరం 206 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్ష కేంద్రాలలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌళిక సదుపాయాలు కల్పించామని, ప్రతి రూంకి సీసీ కెమెరాలు అమర్చటం జరిగిందని, విద్యార్థులు 8.30 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఒక్కనిముషం అలస్యమైన అనుమతించటం జరగదని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. ఇందిరకుమారి, వంశధార విద్యాసంస్థల కరస్పాడెంట్ చింతాడ అనిరుద్ధుడులు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎలక్షన్లో స్పష్టంగా కనిపించిన పర్యవేక్షణ లోపం

గంటల తరబడి ఓటింగ్.... చివరి నిమిషంలో ఘర్షణలు
విద్యుత్ అంతరాయంతో పదిహేను నిమషాలు ఆగిన పోలింగ్

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలో ఉదయం నుంచి ప్రశాంతంగా సాగిన ఎమ్మెల్సీ పోలింగ్. చివరి నిమసంలో చిన్న ఘర్షణలకు తోవిచ్చింది. మండల రెవెన్యూ అధికారి బమ్మిడి రమేష్ మరియు సరుబుజ్జిలి ఎస్.ఐ కృష్ణప్రసాద్ ఇరువర్గాలకు దూరంగా పంపించటంతో ఓటింగ్ సజావుగా సాగింది. ఓటర్లకు సరైన అవగాహనా లేనందున, పైగా అభ్యర్థుల సంఖ్య ఎక్కువుగా ఉండటం వలన, ఓటింగ్ మందకొడిగా సాగింది. మొత్తం 1022 ఓట్లకు గాను 726 ఓట్లు పోలింగ్ అయ్యినట్లు సమాచారం. పురుషులు 518, స్త్రీలు 208 ఓట్లు నమోదు అయ్యావని తెలిపారు. విద్యుత్ అంతరాయంతో పదిహేను నిమసాలపాటు ఓటింగ్ ఆగింది, అయితే ఆరు గంటల వరకు ఓటింగ్ జరుగుతున్నట్లు మాకు సమాచారం లేదని ఎలక్ట్రికల్ ఎ.యి. శ్రీనివాస్ తెలిపారు. అనంతరం ఓటింగ్ సజావుగా పూర్తయింది.

కలుషిత ఆహారంతో విద్యార్థులకు అస్వస్థత...

ఆసుపత్రిని సందర్శించిన ఏఐవైఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-టెక్కలి:మండలంలోని పోలవరం బీసీ హాస్టల్లో సోమవారం 27 మంది విద్యార్థులకు ఆహారం విషమించడం వలన విద్యార్థులు కడుపునొప్పి, వాంతులు, విరోచనాలతో అస్వస్థకు గురయ్యారు. సోమవారం ఉదయం 7 గంటలకు టిఫిన్ తిన్నాకే విద్యార్థులంతా ఒక్కసారిగా అస్వస్థత లోనైనట్లు తెలిసింది. ఈ విషయంపై ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావులు ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులను పరామర్శించి విషయం తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో తరచూ బీసీ, ఎస్సీ వసతి గృహాల్లో ఇలాంటి సంఘటనలు పదేపదే పునరావతం అవ్వడం జిల్లా ఉన్నతాధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనమని విద్యార్థులు ఉంటున్న హాస్టల్స్‌లో ఆహార పదార్థాలు నాణ్యత లోపించడం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. పై విషయం ప్రభుత్వం చర్యలు తీసుకుని నాణ్యమైన బియ్యం ఇతర ఆహార పదార్థాలు హాస్టల్ కు సరఫరా చేయాలని అఖిలభారత యువజన సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి కమిటీలు వేసి హాస్టల్ ను సందర్శించి పర్యవేక్షించాలని వారు కోరారు.

ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ 140వ జన్మదిన వేడుక

విశాలాంధ్ర-పాతపట్నం: సెంటెన్స్ కాన్వెంట్ స్కూల్లో ప్రపంచంలోనే గొప్ప మేధావిగా పేరుపొందిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ 140వ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ క్రిస్టి జాన్ మాట్లాడుతూ ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జర్మనీలో 1879 మార్చి 14 జన్మించారు ఆయన ప్రపంచంలోనే గొప్ప మేధావిగా పేరు ప్రఖ్యాతలు గడించారు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రజా సమూహంలో, ఐన్‌స్టీన్ ఒక చెప్పుకోదగ్గ మేధావి."ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ శక్తి రంగంలోనే కీలక అంశ మైన మాస్ ఎనర్జీ ఈక్వలెన్స్ ఫార్ములా ఈ-ఎంసీ2ను కనిపెట్టారు. క్వాంటం థియరీ పరిణామ క్రమం, సాపేక్ష సిద్ధాంతం, ఫొటో ఎలెక్ట్రిక్ ఎఫెక్ట్ లా, అణుబాంబు వంటి ఎన్నో ఆవిష్కరణలను కనుగొన్నారు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, ఎన్నో కష్టాలు పడ్డప్పటికీ మనకు ఎన్నో విషయాలను తెలియజేశాడు. ఐన్ స్టీన్ అమెరికాలో మరణించాక అయన మెదడును తీసి భద్రపరిచారు. ఇప్పటికి దాని మీద ప్రయోగాలు జరుగుతూనే ఉన్నాయి. జర్మనీకి చెందిన భౌతిక శాస్త్రవేత్త. ఆధునిక భౌతికశాస్త్రానికి మూలమైన రెండు సిద్ధాంతాల్లో ఒకటైన జెనరల్ థియరీ ఆఫ్ రిలెటివిటీ ముఖ్యమైనది, ఐన్ స్టీన్ కి 1922 లో నోబెల్ బహుమతి వచ్చింది సమయం శతాబ్దపు వ్యక్తి అనే బిరుదు కూడా వచ్చిందని తెలియచేశారు.

ప్రకృతి వ్యవసాయ రైతులు ర్యాలీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం సవరపేట, గోవిందపురం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ చేస్తున్న రైతులతో నవధాన్యాలు సాగు-నేల తల్లికిబాగు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. రైతులు పొలాల్లో పంట కోసిన అనంతరం, కొన్ని రకాల విత్తనాల ఎకరానికి 12-13 కేజీలు నేలలో వేయడం ద్వారా నేలలో భూసారం పెరిగి, తరువాత వేసేపంటలో దిగుబడి పెరుగుతుందని ఎస్‌డిపి సింహాచలం అన్నారు. అలాగే కలుపు నివారించబడతాయని,. ఈ విత్తనాల్లో పచ్చిరొట్ట విత్తనాలు, పప్పు ధాన్య విత్తనాలు, ఆకుకూరల విత్తనాలు, నూనెజాతి విత్తనాలు, కాయగూరల విత్తనాలు ఉంటాయని అన్నారు. ఎకరానికి 12 కేజీలు వేసి 45 రోజుల పెరిగిన పైరును పశువులకు దాణాగావేసి మిగిలిన పంటను కలియదున్నడం ద్వారా నెలలో స్థూల, సూక్ష్మ పోషకాలు అభివృద్ధిచెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి కె.ఉషా డిజిటల్ అసిస్టెంట్ కె.సూర్యారావు, ఐసిఆర్‌పిలు, టి.విజయ, రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ బి అధికారులారా... నిద్రలేవండి!



విశాలాంధ్ర-సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండల కేంద్రంలోని నందికొండ జంక్షన్ వద్ద నిర్మితమౌతున్న సి.సి రోడ్ పనులను పరిశీలించే నాథులే కరువయ్యారు. సిసి రోడ్ రెండు లేయర్లతో కలిపి 12 ఇంచీలు ఆపైన వుండవలిసి వున్నా 10 నుంచి 11 ఇంచీలు మాత్రమే వస్తున్నట్లు స్థానికులు చెప్తున్నారు. ఇరువైపులా రెండు మీటర్ల మేర మట్టి వేయవలిసి వున్నా 3 అడుగులు కూడా వెయ్యలేదని, అదీ కనీసం రోడ్ ఎత్తుకు కూడా వెయ్యలేదని స్థానికులు చెప్తున్నారు. పైగా కింద గడ్డివేసి పైన మట్టి వేశారని వర్షం పడితే తీవ్ర ఇబ్బంది కలుగుతుందని స్థానికులు వాపోయారు. రోడ్ పని జరుగుతుండటం వలన వాహనాల రాకపోకలకు రెండువైపుల ఉదయం సాయంకాలం సమయంలో మనుసులను పెడితే బాగుండని, ఉదయం సాయంకాలం పాఠశాలలకు, ఉద్యొగాలకు వెళ్లే సమయం అవటంవలన ఇబ్బంది కలుగు తుందని వాహనదారులు తెలిపారు. గుత్తేదారుడు పలుకుబడి వున్నా వ్యక్తి అవ్వటం వలన అధికారులు నాణ్యత లోపాలను పట్టించుకోవటం లేదని స్థానికులు చెప్తున్నారు. సిమెంట్ శాతం కూడా చాల తక్కువగా ఉందని ఒక అడుగు బెడ్ కట్ చేసి డెన్సిటీ, స్ట్రెంత్ పరిశీలించాలని కోరుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి నాణ్యత లేని రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆధార్‌కు ఓటరు గుర్తింపుకార్డు అనుసంధానం : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జిల్లాలో తమ ఆధార్ కార్డుకు ఓటరు గుర్తింపు కార్డులను అనుసంధానం చేసుకోలేని వారందరూ తప్పనిసరిగా ఫారం -6బి ద్వారా అనుసంధానం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సంబంధిత ఈ.ఆర్.ఓలు, ఏ.ఇ.ఆర్.ఓలు, బి.ఎల్.ఓలతో కలెక్టర్ మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఓటరు స్వచ్ఛందంగా తన ఆధారు కార్డుకు ఓటరు గుర్తింపు కార్డును అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. ఈ మేరకు గతంలో పిలుపునివ్వడం జరిగిందని గుర్తుచేసారు. అయితే కొందరు మాత్రమే స్వచ్ఛందంగా ముందుకువచ్చి తమ ఓటరు గుర్తింపు కార్డులను ఆధార్ కు అనుసంధానం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మిగిలిన ఓటర్లు కూడా తప్పనిసరిగా తన ఆధార్ కార్డుకు ఓటరు ఐడిని లింక్ చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి వారి పరిధిలో గల బి.ఎల్.ఓల దగ్గరకు వెళ్లి ఫారం 6బి ద్వారా వారి ఆధార్ కు ఓటర్ ఐడిని లింక్ చేసుకోవాలని కలెక్టర్ వివరించారు.

భగత్‌సింగ్ ట్రస్ట్ ఔన్నత్యం....

ఆసుపత్రికి వెళ్లి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం కుంటిభద్రగ్రామం కేంద్రంగా పనిచేస్తున్న భగత్ సింగ్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీకాకుళం రగోలు జేమ్స్ ఆసుపత్రిలో తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నివగాం గ్రామనికి చెందిన జనగాన తవిటయ్య కు ఆర్థిక సాయాన్ని అందజేసి తన వితరణ చాటుకుంది. తవిటయ్య నిరుపేద దళితుడు తగిన ఆర్థిక పరిస్థితి బాగోలేక సరైన వైద్యం పొందలేక పోతున్నాడు. ఈ సమచారాన్ని తెలుసుకున్న భగత్ సింగ్ ట్రస్ట్ సభ్యులు నేరుగా రాగోలు జేమ్స్ హాస్పటల్‌కు వెళ్లి 10వేల రూపాయిల ఆర్థిక సాయాన్ని తవిటయ్యకు అందజేశారు.

ఒంటరి మహిళను ఆదుకున్న ఉద్దానం హెల్పింగ్ సొసైటీ

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : శ్రీకాకుళం జిల్లా, వజ్రపు కొత్తూరు మండలం నువ్వులరేవు గ్రామానికి చెందిన మువ్వల వైదేహి భర్త హార్ట్ ఎటాక్‌తో 2019లో చనిపోవటంతో, అప్పటి నుండి స్థానికంగా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఇద్దరి పిల్లలను కష్టపడి చదివిస్తుంది. రోజువారి కూలీ కావటంతో, పని ఉంటేనే పూటగడుస్తుంది. దీంతో రోజువారి జీవనం కష్టమవ్వటంతో తనలో తనే బాధపడుతూ కుమిలిపోతుంది. వైదేహి దీన స్థితిని గమనించిన ఉద్దానం హెల్పింగ్ సొసైటీ తమ వంతు సాయంగా మంగళవారం రూ.8వేలు, నువ్వులరేవు గ్రామ క్రికెట్ టీం సభ్యులు ఒక రూ.1200, మొత్తం రూ.9,200లు అందించారని సొసైటీ సభ్యులు తెలిపారు. ఎవరైనా ఈ కుటుంబాన్ని ఆదుకోవాలంటే ఉద్దానం హెల్పింగ్ సొసైటీ ని సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే సహాయం చేయదలచిన వారు ఉద్దానం హెల్పింగ్ సొసైటీ ఫోన్‌పే నెంబర్ 9502165668కు ఫోన్‌పే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జోగారావు, చంటి, శ్యామ్, షణ్ముఖ, లక్ష్మణ, రాజు, కృప, అనిల్, శేఖర్, గ్రామ యువత పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన అమ్మవారి యాత్ర

విశాలాంధ్ర-సోంపేట : శ్రీనింభాషిణి అమ్మవారి వార్షికోత్సవయాత్ర మంగళవారంతో ఘనంగా ముగిసింది. చివరిరోజైన మంగళవారం ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటిసి తడక యశోద తదితరులు హాజరయ్యారు. ఆలయ అభివృద్ధి కమిటీ సాదరంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు దుశ్శాలువలు కప్పి సత్కరించారు. మంగళవారం రాత్రి వరకు సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. వేలాది మందికి అన్నసంతర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

చిన్నారులకు డీవార్మింగ్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలంలోని ఎస్.వి.ఎస్.పాఠశాల విద్యార్థులకు మంగళవారం డీవార్మింగ్ మాత్రలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి దేవీ, ఆశా కార్యకర్త ఎన్.హేమలత, కరస్పాండెంట్ ఎస్.పి.వి.రమణ ఉపాధ్యాయులు నాగమణి, సంధ్య, ఈశ్వరీ, శారధా కుమారి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి, ఆమదాలవలస వారి కోర్టులో
I.A. No. 124/2021
O.S. No. 84/2021
Between:
కూన సత్యవతి..... పిటీషనర్/వాది
మరియు
పొన్నాడ హరినారాయణ వగైరాలు....
రెస్పాండెంట్లు/ప్రతివాదులు
To
R3/3వ ప్రతివాది
శ్రీమతి పొన్నాడ జయలక్ష్మి,
భర్త లేటు పోలినాయుడు ఎలియాస్ గడ్డెరావు,
వయస్సు 60 సంవత్సరములు,
డోరు నెం.1-59, వంజంగిపేట ఎలియాస్ గట్టుముడిపేట గ్రామం, వంజంగి పోస్టు,
ఆమదాలవలస మండలం, శ్రీకాకుళం జిల్లా.
పై దావాలో ఆర్డరు 39 రూలు-1 ప్రకారము పైన తెలిపిన పిటీషనర్/వాది పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషను విషయమై మీకు ఆక్షేపణలు ఉన్నయెడల తే. 22.03.2023దిన ఉదయము 10.30 గంటలకు స్వయముగా గాని వకీలు ద్వారా గాని కోర్టులో హాజరు అయి మనవి చేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియచేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము)
చాపర రమేష్
చాపర ఉమామహేశ్వరి
అడ్వకేట్స్, ఆమదాలవలస.

ఆదానీ ఒప్పందాలు రద్దు చేయాలి

- పోర్టులు ప్రభుత్వ పరం చేయాలి... సీపీఎం డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: ఆదాని ఒప్పందాలు రద్దు చేయాలని, పోర్టులు ప్రభుత్వ పరం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. సిపిఎం కార్యాలయంలో దేశానికి మోదీతో ముప్పు పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతకు ముందు చరిత్రలో విదేశీ దురాక్రమణదారులను చూశామని, ఇప్పుడు ఏకంగా స్వదేశీ దురాక్రమణదారులను చూస్తున్నామన్నారు. భారతదేశంలో ప్రతి అంగుళాన్ని తన సొంతం చేసుకోవడానికి మోడీ మద్దతుతో అశ్వమేధ యాగం చేసినట్లుగా ఆదాని దేశంపై దాడి చేస్తున్నాడని, మన రాష్ట్రం అందుకు మినహాయింపు కాదన్నారు. కృష్ణపట్నం పోర్టు, గంగవరం పోర్టు సొంతం చేసుకోవడమే కాకుండా విశాఖలో డేటా సెంటర్ పేరుతో 400 ఎకరాలను కారు చౌకగా గుంజుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని, సోలార్ విద్యుత్ పేరుతో వేలాది ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం అదానీకి కట్టబెడుతున్నది. ఏజెన్సీ ప్రాంతంలో ఆయుధ కర్మాగారం, పంప్ డ్ స్టోరేజ్, హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల పేరుతో గిరిజనుల ఉనికికే ప్రమాదం ముంచుకొచ్చిందన్నారు. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వం కన్ను సన్నం లో జరుగుతున్నాయన్నారు. ప్రపంచ స్థాయిలో అప్రతిష్టపాలై దేశంలో ప్రభుత్వ రంగాన్ని కొల్లగొట్టిన మహా కుంభకోణం ఇటీవల చరిత్రలో చీకటి బాగోతం అవుతుందని, దీనిపై దేశ ప్రజలలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని, మోడీ, అదాని జంట ముప్పు నుండి రాష్ట్రాన్ని దేశాన్ని రక్షించుకునేందుకు ప్రజలంతా కదిలి రావాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. అదానీ కుంభకోణంపై అధికార ప్రతిపక్ష పార్టీలు ఎందుకు ప్రశ్నించడంలేదని వారన్నారు. దీని లో భాగంగా మార్చి 15 నుండి 22 వరకు జిల్లాలో ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కే మోహన్‌రావు, జి సింహాచలం, జిల్లా కమిటీ సభ్యులు కే నాగమణి పాల్గొన్నారు.

విద్యార్థులు ఆల్‌బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : పిల్లలలో నులుపురుగు నివారించేందుకు ఏడాది వయసు నుంచి 19ఏళ్ళ వయసు ఉన్న వారంతరికి ఆల్‌బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుప్పిలి ఫణేంద్రకుమార్ అన్నారు. జాతీయ నులుపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా ఆయన మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిమ్మాడ పీహెచ్ వైద్యులు డాక్టర్ నితీష్‌తో కలిపి విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నలుపురుగు ఉన్న చిన్నారులకు ఎదుగుదల లోపం కలుగుతుందని, నులుపురుగు రాత్రి నిద్ర లేకుండా చేస్తాయని, దీంతో నీరసపడి పోతుంటారని, ఏకాగ్రత లోపించడంతో చదువుపై దృష్టి పెట్టలేక పోతారని, మూత్ర విసర్జనకు తరచూ వెళతారని,

ఇంటిలో ఇకరికి ఉంటే మిగతా వారికి వస్తుందని, కావున ప్రతీ ఒక్కరూ ఆల్‌బెండజోల్ మాత్రలను ప్రతీ ఆరు నెలలకోకసారి వేసుకోవాలని దీంతో నులు పురుగులను నివారించవచ్చునని ఇవి ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని ఆయన తెలిపారు. డాక్టర్ నితీస్ మాట్లాడుతూ ఏడాది నుంచి రెడేళ్ళ వయసు చిన్నారులకు 200 మి.గ్రా. (400 మి.గ్రా. సగం) మాత్ర నీళ్ళల్లో కలిపి తాగించాలని, మూడేళ్ల చిన్నారులకు 400 మి.గ్రా మాత్రలు నీళ్ళల్లో కలిపి తాగించాలని, నాలుగేళ్ళ నుంచి 19 ఏళ్ళ వరకు 400 మి.గ్రా మాత్రలు నమిలి మింగాలని తెలిపారు. అలాగే ఆల్‌బెండజోల్ మాత్రలు వేసుకున్న చిన్నారుల లో వికారం, వాంతులు, విరోచనాలు, నీరసం వంటి లక్షణాలు కనిపించవచ్చునని, అవి తాత్కాలికమేనని, ఇలాంటి లక్షణాలు కనిపించిన వారిని నీడలో పడుకొబెట్టి మంచినీరు ఇవ్వాలని, ఆల్‌బెండజోల్ మాత్రలు పూర్తిగా నమిలి మింగాలని, నమలకుండా వేసుకుంటే గొంతులో ఇరుక్కునే అవకాశం ఉందని, అనారోగ్యంతో ఉన్న ఇతర మందులు వాడుతున్న పిల్లలు ఈ మాత్రలు వేసుకోరాదని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పైడి పోలినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పోటో: 3. విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో తదితరులు

విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

విశాలాంధ్ర-పాతపట్నం : సెంటెన్స్ కాన్వెంట్ స్కూల్లో మంగళవారం విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులకు నులి పురుగులు వలన వచ్చే ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను గురించి వివరించారు. ఈ వ్యాధిని ఎదుర్కోకునేందుకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు బరువు తగ్గడం వంటివి రాకుండా రాబోయే రోజుల్లో ఎండలు అధికంగా ఉంటాయని అందరు తరుచూ మంచినీరు తాగాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు సుమారు 2,700 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు.

లక్కీవలస ఎంపిటిసికి మాతృవియోగం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం లెక్కవలస ఎంపీటీసీ చింతల రాజులకు మాతృ యోగం జరిగింది. ఎంపీటీసీ తల్లి చింతల రాజులు చింతల తవిటమ్మ మంగళవారం మృతి చెందడంతో, లక్కివలస సర్పంచ్ శ్రీరంగం వీరస్వామి, విద్యాకమిటీ చైర్మన్ మంకు గారయ్య, పలువురు వైకాపా నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

శర్వాణి విద్యాలయంలోని యువ క్లబ్ ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జిల్లాలో పర్యాటక ప్రదేశాలకు బహుళ ప్రచారాన్ని కల్పించి తద్వారా పర్యాటక ప్రదేశాన్ని తీసుకొచ్చేందుకు, పిల్లలు నైపుణ్యం, పరిశుభ్రత, వివిధ కార్యక్రమాలు నిర్వహించేందుకు యువ పర్యాటక క్లబ్‌లు ఉపయోగ పడతాయని జిల్లా పర్యాటక అధికారి నడిమిటి నారాయణరావు అన్నారు. నగరంలోగల శర్వాణి విద్యాలయంలో మంగళవారం యువ క్లబ్ ప్రారంభించారు. శ్రీకాకుళం జిల్లాలో 197 కిలో మీటర్ల తీరప్రాంతము, బుద్ధుని స్థలాలు, జైన స్థలాలు, ప్రఖ్యాతి గాంచిన హిందూ దేవాలయాలు, చరిత్ర కలిగిన కోటలు వున్నాయి. శర్వాణి స్కూల్ అధినేత అంధవరపు సూరిబాబు స్కూల్ విద్యార్థులకు ఇండియాలో వున్న ప్రముఖ పర్యాటక స్థలాలు, నేపాల్‌లో ఉన్న పర్యాటక స్థలాలను చూపించడం జరిగిందన్నారు. జిల్లా పర్యాటక శాఖ ద్వారా విద్యార్థులను వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు సహకర్తిస్తానని తెలియజేశారు. యూత్ కో- ఆర్డినేటర్ వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం చిరుధాన్యాలు గురించి విద్యార్థులకు వివరంగా తెలియజేశామన్నారు. శర్వాణి ప్రిన్సిపల్ రేఖా మాట్లాడుతూ పుస్తక విజ్ఞానంతో పాటు సమాజ విజ్ఞానం అవసరమన్నారు. శర్వాణి స్కూల్ కరస్పాండెంట్ అంధవరపు అంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో వున్న పర్యాటక ప్రదేశాలను విద్యార్థులను ఈ నెలలో విహారయాత్రకు తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు. పర్యటన వలన విద్యార్థులకు చరిత్ర గురించి తెలిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్ కన్వీనరు రాధ ప్రసాద్, డి.రమేష్, దేవేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

పల్లి సారధిలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలం పల్లి సారధి గ్రామంలో వైయస్సార్ వైద్య శిబిరం నిర్వహించారు. ఉచితంగా రక్త పరీక్షలు బిపి, షుగరు వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు త్రినేత్ర, వైద్య సిబ్బంది ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, ఉదయ్ కుమార్, హేమంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆల్బండాజోల్‌తోనే నులి పురుగుల నివారణ

విశాలాంధ్ర-హిరమండలం: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా హిరమండలం పిహెచ్‌సి పరిధిలో మంగళవారం 67 అంగన్వాడీ కేంద్రాలలో, 37 ప్రైమరీ స్కూల్‌లలో, 3 హైస్కూల్స్‌లలో, 4 ఆశ్రమ పాటశాలలో, కేవీబీవి స్కూల్స్ లలో మొత్తం కలిపి 7418 మంది పిల్లలకు మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అల్బెండజోల్ మాత్రలు నులిపురుగులు నివారణ కొరకు ఎంపిడిఓ బి శైలజ, తహసీల్దార్ బి మురళి మోహన్‌ల పర్యవేక్షణలో ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ వర్కర్స్ పిల్లలకు, విద్యార్థుల కు వేయించడం జరిగిందని వైద్యధికారి సిహెచ్ సాయి గీత తెలిపారు. సంవత్సరానికి రెండు దఫాలుగా ప్రతీ 6 నెలలకు ఒకసారి చొప్పున జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం, సందర్భంగా అల్ బెండ జోల్ మాత్రలు ఇచ్చి పిల్లలలో రక్తహీనత సమస్యను అరికట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా స్కూల్స్‌లో పిల్లలకు 8 పద్ధతిలో చేతులు శుభ్రపరచుకొనే విధానం, పౌష్టికాహారం గురించి కూడా ఆశ కార్యకర్తలు వివరించి చెప్పడం జరిగిందని తెలియజేశారు.

వీధి కుక్కలు దాడిలో రెండు ఆవులు మృతి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం నౌపడ గ్రామం లో వీధి కుక్కలు దాడిలో రెండు ఆవులు మృతి చెందాయి. ఆ గ్రామానికి చెందిన బి.రాజారావు పశువుల శాలలో రెండు ఆవులు కట్టి ఉంచిన సమయంలో, కుక్కలు దాడి చేశాయి. తీవ్రంగా గాయపడి నందున వైద్యం చేసిన ఫలితం లేకపోవ దంతో మృతి చెందాయని బాధితుడు తెలిపారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధగా ఉండాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : సంపూర్ణమైన పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉండవచ్చని డాక్టర్ బి.శ్రీకావ్య అన్నారు. శాంతినికేతన్ పాఠశాల చైర్మన్ దక్కత క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహించారు. పిల్లలు, కిషోర బాలికలు ఆరోగ్య వంతంగా ఉండటానికి నులిపురుగులు అవరోధంగా ఉంటాయని, నులి పురుగుల నివారణతో శారీరక మానసిక ఎదుగుదల లోపాలను నివారించవచ్చని ఆమె తెలిపారు. 300 మంది విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది కె. రేణుక, శాంతికుమారి, ఆశా వర్కర్లు సరోజ, రామలక్ష్మి, అధ్యాపకులు సురేఖ, శంకర్, కే.సి పూరీ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం బివికే : వైస్ ఎంపీపీ నేతాజీ

విశాలాంధ్ర-కవిటి: భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం భారతీయ విద్యా కేంద్రం అని వైస్ ఎంపిపి పూడి నేతాజీ అన్నారు. ఈమేరకు మంగళవారం భారతీయ విద్యా కేంద్రంవారి జగతి విజ్ఞాన భారతి ప్రాథమికోన్నత పాఠశాల క్రీడా దినోత్సవంను సభాధ్యక్షులు బార్ల జగన్నాథం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ శారీరక కృత్యాలను, యోగా, ఆసనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అనంతరం ముఖ్య అతిథి గా పాల్గొన్న వైస్ ఎంపీపీ పూడి నేతాజీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి విద్యతో పాటు శారీరక కృత్యాలు, యోగా, ఆసనాలు ఎంతో అవసరమని వీటితో ఆరోగ్యం సొంతం అవుతుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు విద్యలో ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ బావన నారాయణ మూర్తి, జగతి, కే కొత్తూరు, సిలగాం గ్రామాల బి వి కే పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డిల్లేశ్వరరావు, అనిల్ కుమార్, గణేష్ తో పాటు గ్రామస్తులు పూడి వెంకటేశం, పూడి ప్రసాద్, ప్రవీణ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీముఖలింగేశ్వరస్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-జలుమూరు : మండలం శ్రీముఖలింగేశ్వరస్వామి హుండీ ఆదాయాన్ని ఈ నెల 15న బుధవారం లెక్కిస్తున్నట్లు ఈవో పి.ప్రభాకరరావు తెలిపారు. పాలకమండలి సభ్యులు, అర్చకులు ఆధ్వర్యంలో ఆదాయాన్ని లెక్కిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భజన మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొనవచ్చని తెలిపారు.

సిరిపురం ఉన్నత పాఠశాలలో జూ దినోత్సవం

విశాలాంధ్ర-మందస : పొత్తంగి సిరిపురం ఉన్నత పాఠశాలలో పై(జూ) దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. గణితంలో విరివిగా ఉపయోగించే ఈ విలువ 22/7 లేదా 3.14కి సమానం. ముఖ్యంగా దీని విలువను 3.14గా పరిగణిస్తూ.. మార్చి 14ను ప్రతీఏటా జూ దినోత్సవం జరుపుకుంటారు. ఈ జూ గొప్పదనం గూర్చి అనేక విషయాలను స్థానిక ప్రధానోపాధ్యాయులు చదువుల విశ్వనాధం మరియు పాఠశాల గణిత ఉపాధ్యాయులు సింహాచల పతి, గవ్వ భీమారావు, కె.రుద్రయ్యులు విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం స్థానిక వ్యాయమ ఉపాధ్యాయులు బాబురావు ఆధ్వర్యంలో విద్యార్థులు జూ ఆకారంలో కూర్చొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమనాథ్, కరుణాకర్, సుశాంత్ కుమార్ రౌలో, ఢిల్లీ, నారాయణ రావు,తుంబేస్వర చౌధురి,రోడ్ శశి, తనూజా, హరితా రాణి, మోహనరావు, రమణారావు, వేణుగోపాల్, జయలలిత మరియు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌విఎస్ పాఠశాలలో అన్నమయ్య కీర్తనల పోటీలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలంలోని ఎస్‌విఎస్(శ్రీవెంకటసాయి) పాఠశాలలో ఈనెల 18న అన్నమయ్య వర్ధంతి పురస్కరించుకుని శ్రీనివాస ప్రార్థనా మందిరం, అన్నమయ్య హరిభక్తి ప్రచార సంఘం ఆధ్వర్యంలో అన్నమయ్య కీర్తనల పోటీలను పాఠశాల చిన్నారులకు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు 32 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా సబ్ జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతిని వై.ఎస్.ఎల్.వి. చేతన్ స్వరూప్, ద్వితీయ బహుమతిని జె.నిఖిల్, జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతిని యతిరాజ్యం అలేఖ్య, ద్వితీయ బహుమతిని గురుజు ప్రహ్లాద్‌లు సాధించారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా శ్రీనివాస ప్రార్థనా మందిరం వ్యవస్థాపకులు ఆదిమూలం వేంకటపతిదాసు (ఎబివి సూర్యనారాయణ), ఎస్.వి.ఎస్. పాఠశాల కరస్పాండెంట్ ఎస్.పి.వి. రమణలు వ్యవహరించారు.

అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర- జలుమూరు : నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జోనంకి గ్రామంలో గల హైస్కూల్‌లో డా.శ్రీకాంత్ చిన్నారులకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ నులిపురుగుల మాత్రలు వేసుకుంటే చిన్నారుల్లో రక్తహీనత నుంచి కాపాడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీవీరవికుమార్, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలో అన్ని పాఠశాల్లో డా. కె. అప్పారావు, పి. సుజాత, పి. గురునాధరావు, కె. వైష్ణవి, నులిపురుగుల మాత్రలు పంపిణీ చేశారు.

ఘనంగా ముగిసిన పైడితల్లి జాతర

విశాలాంధ్ర-పొందూరు : పొందూరు పుడమిపై వేలసి ఉన్న జగజ్జనని లోక విఖ్యాత మాత, సంతతానంద ధాత్రి, సచ్చిదానంద ధాత్రి పిలిస్తే పలికే తల్లిగా ప్రశంసలు అందుకుంటున్న పొందూరు పైడితల్లమ్మ 38వ జాతర అమ్మవారికి ప్రీతికరమైన మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేకువ జామున నుండి పల్లె పల్లె గ్రామాల నుండి సుధీరమైన ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులుఅమ్మ తల్లి గర్భగుడికి చేరుకున్నారు. పైడితల్లి అమ్మకి పసుపు కుంకుమలతో మొక్కులు తీర్చుకున్నారు.దర్శనం చేసుకున్న భక్తులు అంతా ఆలయప్రాంగణంలో జరిగే భారీ అన్నదాన కార్యక్రమంలో అమ్మ తల్లి ప్రసాదాన్ని స్వీకరించారు. ఉప్పొంగిన జనసముద్రం మధ్య అమ్మ తల్లికి జేజేలు పలుకుతూ, డప్పు వాయిద్యాలు మధ్య భక్తుల పూనకాలతో అంబరాన్ని తాకే రీతులో పైడితల్లి జాతరను నిర్వహించారు. మూడు రోజులుగా జరిగే ఈ జాతర ఉత్సవాల్లో చివర రోజైన మంగళవారం అమ్మ తల్లిని దర్శించడానికి జిల్లా పార్లమెంటరీ పార్టీ తెలుగుదేశం అధ్యక్షులు కూన రవికుమార్, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శిబలగ శంకర భాస్కర్, పొందూరు మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నెంబర్ 4ఎంపీటీసీ బడాన శేషాగిరి నాయుడులతో కూడిన దేశం నేతలు అమ్మ తల్లిని దర్శనం చేసుకున్నారు. రాష్ట్ర శాసనసభాపతి సతీమణి తమ్మినేని వాణి, తమ్మినేని చిరంజీవి నాగ్, మండల పార్టీ అధ్యక్షులువప్పల రమేష్ కుమార్, ఎంపీపీ కిల్లి నాగేశ్వరరావు ఉషారాణిల దంపతులు, జడ్పిటిసి లోలుగు కాంతారావులతో కూడిన వైసీపీ బృందంతల్లిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.ప్రజల సౌకర్యాల నిమిత్తము దారి పొడుగునా దాతలు, పలు ప్రజాసంఘాలు బూందీ పులిహోర, చల్లటి మధురమైన పానీయాలు అందించారు. ఆలయ ప్రంగాణంలో వచ్చిపోయే భక్తులకు అవసరమైన ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలందించారు.ఆలయ ప్రాంగణంలోభారీ విద్యుత్ అలంకరణ చేశారు. జాతర విజయానికిస్థానిక పంచాయతీ పాలకవర్గం, పోలీస్ యంత్రాంగం కృషికిగ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ జాతర ఉత్సవ సందర్భంగా వినోద కార్యక్రమాలు నిర్వహించారు.

భద్రత జీవితంలో భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : భద్రత జీవితంలో భాగస్వామ్యం కావాలని జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివశంకర్ రెడ్డి అన్నారు. జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నాగార్జున అగ్రికమ్ పరిశ్రమ (అరినాం అక్కివలస)లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈఏడాది మన ఆశయం ప్రమాదరహితం అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పివిఎస్ నారాయణ మాట్లాడుతూ పరిశ్రమ ఆవరణలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నారావు మాట్లాడుతూ భద్రతా ప్రమాణాలను వివరించారు. ఎన్ఏసిఎల్ పరిశ్రమ ఉపాధ్యక్షుడు కే శేషగిరిరావు మాట్లాడుతూ పరిశ్రమలో పనిచేస్తున్న సిబ్బంది సమిష్టి కృషితోనే ప్రతిష్టాత్మక అవార్డును సాధించామన్నారు. పరిశ్రమ హెచ్చిడి కే శ్యాంప్రసాద్, డీజీఎం లు పివిస్వీఎస్ వర్మ, గోవిందరావు తదితరులు ప్రసంగించారు. పరిశ్రమ సేఫ్టీ మేనేజర్ వెంకటరాజు నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరి

మండల పశు వైద్యాధికారులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : పాడిరైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పని సరిగా వేయాలని మండల పశువైద్యాధికారులు డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్, డాక్టర్ ప్రజ్ఞచైతన్య, డాక్టర్ కె. వెంకటేష్‌లు అన్నారు. జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోగల రామయ్యపేట, తర్లిపేట గ్రామాలలో 233 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయటం జరిగిందన్నారు. ఈ వ్యాధి సోకిన ప్రభువులకు తీవ్రమైన జ్వరం వచ్చి 104-106 డిగ్రీలు ఉంటుందని, నోటి నుండి తీగల మాదిరి చొంగ కారడం, నోటిలో, కాలి గిట్టల మధ్య పుండ్లు ఏర్పడటం, తిండి మందగించి నీరసించడం, చిన్న ఎండకు రొప్పడం, చుడి పశువులు ఈసుకుపోవటం, ఎద్దులో పని సామర్థ్యం తగ్గటం జరుగుతుందని, ఈ వ్యాధి సోకిన తరువాత వైద్యం ఆలస్యం చేస్తే పశువులు చనిపోయి రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, కావున పశువులకు టీకాలు వేయించుకుని పశువుల ఆరోగ్య పరిరక్షణ చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు ఎస్. చిరంజీవి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలందరూ నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: పిల్లలందరూ నులిపురుగులు నిర్మూలనకు మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రభుత్వ బాలికొన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాతూ 2-19 సంవత్సరాల వయసు లోపల ఉన్న విద్యార్థులందరు ఒక ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని చెప్పారు. ఈ మాత్రలు వలన ఏ విధమైన ఇబ్బందులు ఉండవని, ఏ విధమైన ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తన పిల్లలకు ఈ మాత్రలు వేయనున్నట్లు తెలిపారి. విద్యార్థులు ఎవరైనా స్కూల్‌కి రాకపోతే వారికి మాత్రలు పంపిణీ చేయాలని విద్యార్థులకు తెలిపారు. జిల్లాలో 4 లక్షల 40 వేల మంది పిల్లలు ఉన్నట్టు చెప్పారు. పిల్లలందరూ ఆల్బెండ జోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. రాబోయే రోజుల్లో ఎండలు అధికంగా ఉంటాయని అందరు తరచూ మంచినీరు త్రాగాలన్నారు. జిల్లా కలెక్టర్ విద్యార్థినిలకు నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మీనాక్షి, డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్ ఓ అనురాధ, డాక్టర్ శ్రీదేవి, జిల్లా విద్యాశాఖాధికారి జి. పగడాలమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాగ్దేవి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జంపు కృష్ణమోహన్, డాక్టర్ అప్పారావు, సోషల్ వర్కర్ మంత్రి వెంకట స్వామి, 104 మొబైల్ మెడికల్ యూనిట్ జిల్లా కో ఆర్డినేటర్ లక్ష్మణరావు, జిల్లా ఇమ్యూనైజేషన్ మేనేజర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అల్బెండజోల్ మాత్రల పంపిణీ విజయవంతం

విశాలాంధ్ర-పోలాకి: డీ వర్మింగ్ డే సందర్భంగా పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అల్బెండజోల్ మాత్రల పంపిణి విజయవంతం అయింది. మంగళవారం పోలాకి పిహెచ్‌సి పరిధిలో 14 సెక్రటేరియట్‌ల పరిధిలో గల 65 ప్రభుత్వ మరియు 3ప్రైవేట్ విద్య సంస్థలలో, 3 జూనియర్ కళాశాలల్లో, 65 అంగన్వాడీ ల పరిధిలో మంగళవారం 7786 మందికి అల్బెండజోల్ మాత్రల పంపిణీ జరిగిందని వైద్యాధికారి డా. శ్రీనాథ్ తెలిపారు. మొత్తం 7897 లక్ష్యం కాగా 7586 మందికి 96 శాతం కవర్ చేశామన్నారు. డా. నల్లి రవికుమార్, ఆరోగ్య విస్తరణాధికారి అద్వర్యం లో వివిధ విద్యా సంస్థలలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ఎవరికీ ఎటువంటి దుష్ప్రభావాలు కలగలేదని,ఈ రోజు మాత్రలు పొందనివారికి తిరిగి ఈ నెల 18 వ తేదీన మాప్ అప్ డే న అంద జేస్తామని, 14 వ తేదీన మాత్రలు వేసిన వారికి విద్యార్థి హాజరు పట్టి లో ఒక టిక్ మాప్ అప్ రోజున వేసు కుంటే 2 టిక్స్ మార్క్ చేస్తున్నట్లు ఈ మాత్రలు శారీరక, మానసిక ఆరోగ్యం లో క్రియాశీల పాత్ర వహిస్తున్నట్లు డా. రవి కుమార్ తెలిపారు. ఉదయం ప్రార్థన సమయం లో హ్యాండ్ వాష్ మరియు నులిపురుగుల నివారణ లో అల్బెన్డ జోల్ మాత్రల ప్రాధాన్యత గురించి డా లక్ష్మీ దీప్ విద్యార్థుల కు సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మెండ ఈశ్వరమ్మ, పి హెచ్ ఎన్ ఐ, శేఖర్ బాబు, రత్నం పర్యవేక్షకులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో చలివేంద్రాల ఏర్పాటు ఎక్కడ?

- వేసవి ప్రారంభమైనా జాడలేని వైనం
- అధికారుల నుంచి స్పందన కరవు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: కొద్ది రోజులుగా పగటిపూట వేసవి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోయాయి. గ్రామాల్లో ప్రజలకు గొంతెండిపోతుంది. అయినా పంచాయతీ అధికారులు ఎవరుకి ఈసమస్య పరిష్కారానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని గ్రామాల్లో ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి వాలంటీర్ వ్యవస్థనుండి సచివాలయ వ్యవస్థ వరకు సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుంది. కానీ వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వారి పనితీరుకు నిలువుటద్దంగా మారింది. దీంతో గ్రామాలలో రోజురోజుకీ ఎండ వేడిమి ఎక్కువైపోతుంది. కానీ గ్రామాల్లో ఎక్కడ అధికారులు చలివేంద్రాలు ఏర్పాటు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. ముఖ్యంగా కోటబొమ్మాళి మేజరు పంచాయతీ, కొత్తపేట గ్రామాల పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో గ్రామాల మీదుగా ప్రయాణించే ప్రయాణికులకు, వివిధ రకాల వ్యవసాయ పనుల నిమిత్తం ఎండలో పని చేసే వ్యవసాయ కూలీలకు గ్రామాల్లో చలివేంద్రాలు ఎక్కడన్నా కనిపిస్తాయని కళ్ళల్లో కొవ్వొత్తులు పెట్టుకుని ఎదురుచూస్తున్నారు. కానీ 38 గ్రామపంచాయతీల్లోనూ ఏ గ్రామ పంచాయతీ లోనూ చలివేంద్రం ఏర్పాటు చేయలేదు. గ్రామాల్లో సచివాలయ సిబ్బంది ఉన్న గ్రామ స్థాయిలో ఇలాంటి సమస్యలు పరిష్కారంకి నోచుకోక "పోవడం విచారకరమని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికే మార్చి నెల 15వ తేదీ వచ్చేసింది. అయినా పంచాయతీ పరిధిలో అధికారులు ఎవరూ చలివేంద్రం ఏర్పాటు చేయకపోవడంపై గ్రామాల్లో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మండలంలోని వివిధ గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.